'వక్ఫ్' సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

మధిర: మాట్లాడుతున్న మౌలానా షేక్ ముజాహిద్

మధిర, మార్చి 28: కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా పట్టణంలోని జామియా మసీదులో జమాతుల్- విదా రోజున ముస్లింలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షుడు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దీనిని ముస్లిం సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని, దీనిని ప్రభుత్వం ఉపసహరించేంత వరకు పోరాడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి షేక్ మహమ్మద్ గౌసుద్దీన్, ముస్లిం పెద్దలు సయ్యద్ రషీద్సాబ్, షేక్ సోందు, షేక్ వలీజాన్, సయ్యద్ మక్బూల్జానీ, షేక్ రబ్బాని, షేక్ వలీ, షేక్ మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

ఎర్రుపాలెంలో..

ఎర్రుపాలెం: మాట్లాడుతున్న ముస్లిం పెద్దలు

ఎర్రుపాలెం, మార్చి 28: కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మండల కేంద్రంలోని మసీదులో ముస్లిం ఐక్య సంఘం ఆధ్వర్యంలో ముస్లింలు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లిం ఐక్యసంఘం ఎర్రుపాలెం మండల ఉపాధ్యక్షుడు షేక్ ఇమామ్ సాహేబ్, ఎర్రుపాలెం మసీదు కమిటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, సభ్యులు షేక్ సలాం, మహబూ, షేక్ మస్తాన్వలీ, కత్తులు, పఠాన్ఖాన్, రిజ్వాన్ పాల్గొన్నారు.

కొణిజర్లలో..

కొణిజర్ల, మార్చి 28: కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా చట్టం తీసుకురావడం పట్ల శుక్రవారం మండలంలోని తీగల బంజర గ్రామంలోని మసీదులో ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ముస్లింలు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల సమన్వయ సమావేశం

మామిళ్లగూడెం, మార్చి 28 : ఉమ్మడి ఖమ్మంజిల్లా పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారంతోపాటు జిల్లాలో చేపట్టాల్సిన చర్యలపై విద్యుత్రంగ సంస్థల సమన్వయ సమావేశం శుక్రవారం టీజీఎన్పీడీసీఎల్ ఖమ్మం సర్కిల్ కార్యాలయంలో జరిగింది. సమావేశంలో టీజీఎన్పీడీసీఎల్, ట్రాన్స్కో జిల్లా స్థాయి విద్యుత్ అధికారులు పాల్గొని చర్చించారు. ట్రాన్స్కో 220/132 కేవీ సబ్ స్టేషన్లలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులు, రానున్న వానాకాలం, యాసంగి పంటల సమయంలో విద్యుత్ లోడ్ అంచనాలను అనుసరించి ఆయా కేంద్రాల్లో చేయాల్సిన పనులను చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు వేగవంతంగా చేసి నూతన పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. సమావేశంలో ఎస్ఈలు శ్రీనివాసాచారి, శ్రీనివాస్, మహేందర్, రెండు జిల్లాలో డీఈ ఈలు, ఏడీఈఈలు పాల్గొన్నారు.

సపోర్ట్ ఇంజినీర్స్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

ఖమ్మం సిటీ, మార్చి 28 : జిల్లా వైద్యారోగ్యశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్ విభాగంలో తాత్కాలిక అవుట్ సోర్సింగ్ పద్ధతిలో సపోర్ట్ ఇంజినీర్స్(3) పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని డీఎంహెచ్వో డాక్టర్ బీ కళావతిబాయి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. జోన్-4కు సంబంధించిన బీటెక్(సీఎస్సీ, ఐటీ, ఈసీఈ/ఎంసీఏ) పూర్తిచేసి నాలుగు సంవత్సరాలు అనుభవం కలిగిన బీసీ(ఏ), ఎస్సీ, ఎస్టీ కేటగిరీలకు చెందిన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా సైకియాట్రిస్ట్ పోస్టు(1)ను సైతం భర్తీ చేయనున్నామని తెలిపారు. పూర్తి వివరాలకు https://khammam.telangana.gov.in/ వెబ్సైట్ను సందర్శించాలన్నారు.

ఎల్ ఆర్ఎస్ రాయితీ గడువు పెంచాలి

ఖమ్మం, మార్చి 28 : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్(లే అవుట్ రెగ్యులరైజేషన్) స్కీమ్ 25శాతం రాయితీ గడువును పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఇంజినీరింగ్ ఈఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ మాట్లాడుతూ ఆన్లైన్లో వివిధ కారణాలతో కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని వాటిపై ప్రతి దరఖాస్తుదారుడిని అధికారులు పిలిచి వివరించగా అర్థమయ్యే తెలియజేయాలని కోరారు. తెల్ల రేషన్కార్డు ఉన్నవారికి 25శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో భూక్యా శ్రీనివాస రావు, బోడపట్ల సుదర్శన్ శ్రీనువాసరావు, వెంకట్రావు, నాగులుమీరా, ఇమామ్, రమేష్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల పొట్ట కొడుతున్న మోదీ ప్రభుత్వం

సత్తుపల్లిటౌన్, మార్చి 28: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని నీరుగార్చి కూలీల పొట్ట కొట్టేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం బీకేఎంయూ ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ విమర్శించారు. శుక్రవారం మండలంలోని రామానగరంలో ఉపాధి కూలీలతో ఆయన మాట్లాడారు. ఉపాధి కూలీల సమస్యలపై ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు ముత్యాలు, వేముల నగేశ్, నల్లపాటి కృష్ణ, పిల్లి కుమారి, ఒంటెద్దు సుజాత, తోట నాగేశ్వరరావు, చంద్రకళ, వాడపల్లి రాధ, వాసు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★I, NEELAM AGARWAL, D/o. Late PARMANANDA AGARWAL Resident of Hyderabad now known as NEELAM GOYAL, W/o. ANKITH GOYAL Resident of Yellandu. Any Objection : 9985910123
KMM -

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పంటలకు మద్దతు ధర కల్పించాలి

ఖమ్మం కమాన్బజార్, మార్చి 28: వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ప్రకటించి, వాటికి చట్టబద్ధత కల్పించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ పంజాబ్లో జరుగుతున్న రైతు ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వం నిర్బంధం ఆపాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు గుర్రం అచ్చయ్య, మీరా, కృష్ణ, వెంకర్డ్డి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

యువ ఉద్యోగులకు అనుభవాలు అందించాలి

కలెక్టర్ ముజమ్మిల్ఖాన్

మామిళ్లగూడెం: ఉద్యోగులను సన్మానిస్తున్న కలెక్టర్, కూసుమంచి: కలెక్టర్కు స్వాగతం పలుకుతున్న విద్యార్థులు

మామిళ్లగూడెం, మార్చి 28 : సీనియర్ ఉద్యోగులు వారి అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలని కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి పాల్గొన్నారు. మార్చి నెలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో కొణిజర్ల ఎంపీహెచ్ఎస్ ఫార్మసిస్టు మల్లికార్జున రావు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డీఎంయూ కార్యాలయంలో డిప్యూటీ ఐఓఎస్గా పనిచేస్తున్న డి.బాలాజి, ఈఈ ఆర్ఎండ్బీగా పని చేస్తున్న బాల హేమలత, తిరుమలాయపాలెం తహసీల్దార్గా పనిచేస్తున్న రామకృష్ణ, డీఆర్డీఏలో ఈవోగా పని చేస్తున్న సత్యవతి, ఎస్సీ బాలిక హాస్టల్లో కుక్గా పనిచేస్తున్న రాధ ఉద్యోగ విరమణ పొందనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగికి ఉంటుందని, ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి యువ ఉద్యోగులకు మార్గదర్శకంగా నిలవాలన్నారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఆర్వో పద్మశ్రీ, ఏవో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అధ్యాపకులు నవసమాజ నిర్మాతలుగా నిలవాలి

ఖమ్మం అర్బన్, మార్చి 28 : విద్యాభివృద్ధితోపాటు వ్యక్తిత్వ నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర కీలకమైనదని, నవ సమాజ నిర్మాణంలో భాగంగా విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడానికి అధ్యాపకులు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ అన్నారు. టీజీపీఎస్సీ ద్వారా జిల్లాలో ఇంటర్మీడియట్ కళాశాలల్లో ఎంపికైన 58మంది అధ్యాపకులు శుక్రవారం కలెక్టరేట్లో కలెక్టర్ను కలిశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీజ, డీఐఈవో రవిబాబు, సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకోవాలి

మామిళ్లగూడెం, మార్చి 28: జిల్లాలో నిరుద్యోగ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువత రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 5వ తేదీ లోపు తమ దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తిగల నిరుద్యోగ యువత తమ దరఖాస్తులను www.tgobmmsnew. cgtg. gov.in ద్వారా దరఖాస్తు చేయాలని తెలిపారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తుల ప్రింట్ కాపీలకు సర్టిఫికెట్లు జత చేసి ఆయా శాఖల జిల్లా కార్యాలయంలో అందించాలని సూచించారు. పూర్తి వివరాలకు కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమశాఖల కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

విద్యతోనే అస్థిత్వం సాధ్యం: కలెక్టర్

కూసుమంచి, మార్చి 28: విద్యతోనే మనకు అస్థిత్వం లభిస్తుందని, విద్య లేకపోతే మన అస్థిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ఖాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పాలేరు జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షికోత్సవంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. మనం బాగా చదువుకుంటే భవిష్యత్లో అమ్మానాన్నలను బాగా చూసుకోవచ్చన్నారు. తల్లితండ్రులకు వివిధ కారణాల వల్ల చదువుకునే అవకాశం లభించలేదని, ప్రస్తుతం నవోదయ పాఠశాలలో చదువుకునే అవకాశం వచ్చిందని, దీనిని పూర్తి స్థాయంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు ఒక గంట సమయం పుస్తకాలు చదివేందుకు కెటాయించాలని కలెక్టర్ సూచించారు. ఫోన్లతో గడిపే సమయాన్ని పూర్తిగా తగ్గించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ వెంకటరమణ, పేరెంట్ కమిటీ సభ్యులు రవీందర్రెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని కార్మికుడి మృతి

పెనుబల్లి, మార్చి 28: మండలంలోని లంకసాగర్ క్రాస్రోడ్డు సమీపంలోని రైస్మిల్లులో పనిచేస్తున్న బీహార్కు చెందిన హమాలీ కార్మికుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటు చేసుకున్నది. బీహార్కు చెందిన రాముకుమార్ రైస్ మిల్లులో హమాలీ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మిల్లుకు సమీపంలోని మామిడితోటలో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన ఇతర కార్మికులు రాముకుమార్ చెట్టుకు వేలాడుతూ కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. బుధవారం మధ్యాహ్నం ఇంటి నుంచి ఫోన్ వచ్చిందని కుటుంబ సభ్యులో మాట్లాడిన తర్వాత మనస్థాపంతో ఉన్నాడని, ఆ తర్వాత ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తోటి కార్మికులు తెలుపుతున్నారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

బత్తుల సాయి(ఫైల్)

కొణిజర్ల, మార్చి28: ఈతకు వెళ్లి 8వ తరగతి విద్యార్థి మృతిచెందిన ఘటన తనికెళ్లలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తనికెళ్లకు చెందిన బత్తుల సాయి(15) స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం ఉదయం 10.30 గంటల సమీపంలో తనికెళ్ల ఎన్నెస్పీ కాలువ వద్ద తోటి మిత్రులతో కలిసి ఈతకు వెళ్లాడు. స్నేహితులతో కలిసి ఈత కొట్టే క్రమంలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో సాయి నీటిలో మునిగి మృతిచెందాడు. ఇదిలా ఉండగా మృతుడి తండ్రి బత్తుల రాములు కొడుకు మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఎస్సై జి.సూరజ్ కేసు నమోదు చేసి మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఖమ్మం తరలించి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి సోదరి వైష్ణవి ఉంది.

కార్మికుల సంక్షేమం కోసమే సమ్మె

- హామీల అమలులో కాంగ్రెస్ సర్కారు విఫలం
- కార్మికుల సమక్షంలో సమ్మె తేదీని ప్రకటిస్తాం
- ఆర్టీసీ జేఏసీ చైర్మన్ వెంకన్న

ఖమ్మం: మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ వెంకన్న

ఖమ్మం, మార్చి 28 : కార్మికుల సంక్షేమం కోసమే సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ) నాయకులు స్పష్టం చేశారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని, సమస్యల పరిష్కారం, హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. ఆర్టీసీ జేఏసీ ఖమ్మం రీజియన్ సమావేశం నగరంలోని గిరి ప్రసాద్ భవన్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో జేఏసీ చైర్మన్ వెంకన్న మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంతోపాటు వారితో సమానంగా జీతాలు ఇస్తామని చెప్పిన హామీని నిలబెట్టుకునే దిశగా ఈ ప్రభుత్వం లేదన్నారు. ఎలక్ట్రిక్ బస్సులను తెచ్చి ఆర్టీసీని ప్రైవేటుపరం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నదని ఆరోపించారు. ఏప్రిల్ ఒకటిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతోపాటు కార్మికుల సమక్షంలోనే సమ్మె తేదీని ప్రకటిస్తామని స్పష్టం చేశారు. సీసీఎస్, పీఎఫ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ కో చైర్మన్ థామస్రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ తీరుతో 41 వేల మంది ఆర్టీసీ కార్మికుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. మహాలక్ష్మితో ఆర్టీసీ ఆదాయం పెరిగిందని, అయితే ప్రయాణికుల సంఖ్యకు తగిన రీతిలో సిబ్బంది నియామకాలు చేపట్టడం లేదన్నారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, సంస్థ పరిరక్షణ, ప్రజాసేవే లక్ష్యంగా చేపట్టనున్న సమ్మెకు యావత్ కార్మికులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో జేఏసీ నాయకులు కేవీ.పాల్(ఎన్ఎంయూ), యాదయ్య(బీకేయూ), సుద్దాల సురేశ్(కార్మిక పరిషత్)తోపాటు వివిధ సంఘాల నాయకులు పాటి అప్పారావు, నామ వీరభద్రం, పిల్లి రమేశ్, జీఎస్.రావు, యాదగిరి, జి.నారాయణ, ఎల్ఆర్క్ రావు, అరుణ, వై.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉర్రూతలూగించిన విన్ఫీల్డ్ కల్చరల్ ఫెస్ట్

కల్చరల్ ఫెస్ట్లో విద్యార్థులతో విన్ఫీల్డ్ డైరెక్టర్స్

ఖమ్మం అర్బన్, మార్చి 28 : వినసొంపైనా పాటలు.. కళ్లు చెదిరే నృత్యాలు.. చూడముచ్చటైనా వస్త్రాలంకరణతో విద్యార్థులు సందడి చేశారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన వేదికపై పాటలు, నృత్యాలు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అంబరాన్నంటాయి. జాతీయ సమైక్యతను చాటుతూ విద్యార్థులు ప్రదర్శించిన సందేశాత్మక, సంప్రదాయ నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఆటాపాటలతో హుషారెత్తించారు. ఫ్యాన్సీ దుస్తుల్లో అదరహో అనిపించారు. తమ కళలతో పాఠశాలకే మరింత అందాన్ని తెచ్చారు. ఆహుతులను అబ్బురపరిచి, మధుర జ్ఞాపకాలను మిగిల్చారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని విన్ఫీల్డ్ పాఠశాలలో కల్చరల్ ఫెస్ట్ ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్స్ గద్దె పుల్లారావు, మన్నె కిషోర్కుమార్, పోలవరపు శ్రీకాంత్ తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యను ఇష్టపడుతూ చదవాలని, అవకాశాలను వినియోగించుకోవాలని అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాల అవధానిగా ఆఫ్రియా

ఆఫ్రియాను సత్కరిస్తున్న డీఈవో

సత్తుపల్లిటౌన్, మార్చి 28: విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు గురువులు, తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే మహమ్మద్ ఆఫ్రియా వంటి మేధావులను సమాజానికి అందించ వచ్చని డీఈవో సోమశేఖరశర్మ అన్నారు. విశ్వవసు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక జేవీఆర్ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గార్లపాటి, బోల్లెపల్లి ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారంజరిగిన ఈ అవధాన కార్యక్రమంలో డీఈవో పాల్గొన్నారు. విశ్వశాంతి పాఠశాల విద్యార్థిని మహమ్మద్ ఆఫ్రియా బాల అవధానిగా వేమన శతకంపై పన్నెండు మంది పృచ్ఛకులతో ద్వాదశ పృచ్ఛక అవధానం జరిగింది. కళాశాల విద్యార్థులు 8 మంది పృచ్ఛకులు శతకంపై వివిధ అంశాలపై ప్రశ్నలు సంధించారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు వంశీ, పోతురాజు వేమన శతకంపై అవధానం చేయడంతో అభినందించారరు. అనంతరం అఫ్రియా, వంశీ, పోతురాజులను ట్రస్టు తరపున జ్ఞాపికలు అందించి సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వై.మహేశ్, సత్తుపల్లి, పెనుబల్లి ఎంఈవోలు రాజేశ్వరరావు, సత్యనారాయణ, తెలుగు విభాగ అసోసియేట్ ప్రొఫెసర్లు పూర్ణచంద్రరావు, మాధవి, గార్లపాటి బోల్లెపల్లి స్మారక ట్రస్టు నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన్రాజు, ఆఫ్రియా తల్లిదండ్రులు ఉస్మాన్, రజియా, సృజన, యాకుబ్, ఆషా, లయన్స్ సంస్థల నిర్వాహకులు వాసు, అయ్యదేవర శేషగిరి, మాదిరాజు మాలతి పాల్గొన్నారు.

యాంత్రీకరణ పరికరాల పంపిణీ

పరికరాలను అందజేస్తున్న సీడీసీ చైర్మన్

కూసుమంచి(నేలకొండపల్లి), మార్చి 28: మండలంలోని మధుకాన్ అండ్ పవర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కెన్ డెవలప్మెంట్ నేలకండపల్లి ఆధ్వర్యంలో ఫ్యాక్టరిలో జరిగిన కార్యక్రమంలో జోన్ పరిధిలోని 10మంది ఔత్సాహిక రైతులకు సీడీసీ చైర్మన్ వై సూర్యనారాయణరెడ్డి, కేన్ అసిస్టెంట్ కేన్ కమిషనర్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా మధుకాన్ షుగర్స్ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ వై కోటయ్య మాట్లాడుతూ ఫ్యాక్టరీ యాజమాన్యం రాయితీపై పనిముట్లు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దూరపు చాళ్ల పద్ధతిలో చెరుకు నాటి, అంతరపంట సాగు చేపట్టిన ఇద్దరు రైతులకు ఒక్కోకరికి రూ.5వేల చొప్పున చెక్కులను అందజేశారు. సీడీసీ డైరెక్టర్లు గుదిమళ్ల మధు, కే కృష్ణారావు, పూర్వ సీడీసీ అధ్యక్షుడు యాసా విష్ణువర్ధన్రెడ్డి, నెల్లూరి లీలా ప్రసాద్, కేన్ హెడ్ కే అప్పారావు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

విద్యుత్ పరికరాలు అందజేత

ఎర్రుపాలెం, మార్చి 28: మండలంలోని నర్సింహాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీలో నిధులు లేకపోవడంతో వీధిలైట్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతుండడంతో నర్సింహాపురం గ్రామ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వీధిలైట్లను శుక్రవారం పంచాయతీ సిబ్బందికి అందించారు. కార్యక్రమంలో శీలం రామకోటారెడ్డి, కాళేశ్వరరావు, ఎల్లారెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, మార్చి 28: పవిత్రమైన రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని సీక్వెల్ ఫంక్షన్హాల్లో ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంజాన్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలను కోరారు. మంత్రి తుమ్మలను ముస్లిం మతపెద్దలు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డాక్టర్ బి.పురంధర్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్లోకి చేరికలు

బీఆర్ఎస్లోకి చేరుతున్న కాంగ్రెస్ శ్రేణులు

రఘునాథపాలెం, మార్చి 28: మండల పరిధి కోయచలకగ్రామంలో కాంగ్రెస్కు చెందిన రెండు కుటుంబాలు బీఆర్ఎస్లోకి చేరారు. శుక్రవారం బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకూరి భిక్షమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలకోట వెంకటేశ్వర్లు, గద్దల రాములకు చెందిన కుటుంబాలు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నాయి. ఆరు గ్యారెంటీల హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని అమలు చేయలేక ఆపసోపాలు పడుతోందని పార్టీలోకి చేరిన నేతలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కోయచలక పూర్తి అభివృద్ధిని సాధించిందన్నారు. మాజీ సర్పంచ్ హరిప్రసాద్, శివయ్య, మేళ్లచెరువు భద్రయ్య, తోట నరసయ్య, రవి, మద్దాల శ్రీను, లక్ష్మీనారాయణ, శిఖ ఉపేంద్ర పాల్గొన్నారు.

జిల్లా జడ్జిని కలిసిన మధిర బార్అసోసియేషన్ నూతన కమిటీ

జడ్జికి మొక్కను అందజేస్తున్న మధిర బార్అసోసియేషన్ సభ్యులు

మధిర, మార్చి 28: మధిర బార్అసోసియేషన నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన బోజడ్ల పుల్లారావు, జింకల రమేశ్ శుక్రవారం జిల్లా జడ్జి రాజ గోపాల్, మధిర ఇన్చార్జి జడ్జి శాంతిలతను శుక్రవారం ఖమ్మంలో కలిశారు. ఈ సందర్భంగా వారు నూతన బార్అసోసియేషన్ కమిటీని జడ్జీలు అభినందించారు. జడ్జిని కలిసిన వారిలో సీనియర్ న్యాయవాదులు సుంకు మోహన్దాస్, కట్టా పూర్ణ తదితరులు ఉన్నారు.

త్రివేణిలో ఇఫ్తార్ విందు